# సత్తుపల్లి లో అత్యధిక కోతి,కుక్కకాటు బాధితులు?..

## అత్యధిక రాబిస్ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వినియోగం? -గత మూడు సంవత్సరాల్లో 7750 మంది కోతి, కుక్క కాటు బాధితులు.

## ఆందోళన చెందుతున్న సత్తుపల్లి మున్సిపాలిటీ రెండో వార్డు ప్రజలు కోతులు భయంతో ఇల్లులు ఖాళీ చేసి వలసకు ప్రయాణం...

### మా ప్రాణాలు రక్షించండి అంటూ.మున్సిపాలిటీ అధికారులకు ఆవేదన విన్నపాలు.

**సత్తుపల్లి/డిసెంబర్2(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ లో కోతులతో మందలతో ఆందోళన చెందుతున్నారు ప్రజలు ఇంటికి బంధువులు రావడం లేదు. వీధి వ్యాపారులు, కూరగాయలు, పాలు అమ్మే వారు కూడా రావడం లేదు. భిక్షాందేహి అనే బిక్షకటన చేసుకునే వారు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. కిచెన్ రూమ్ లో ధ్వంసం చేస్తున్నాయి. వాటర్ ట్యాంకులు బద్దలు కొడుతున్నాయి, మనుషుల మీద దాడులు చేస్తున్నాయి.. క్షణం క్షణం భయం భయం అల్లాడుతున్న ప్రజలు. ప్రతి రోజూ ప్రభుత్వ ఆసుపత్రి లో కోతి, కుక్క కాటు భాదితులు.ఈ నేపథ్యంలో కోతులు దాడి చేయడంతో కోతి, కుక్కకాటుతో దేశంలోనే అత్యధిక కుక్కకాటు, మరియు కోతి కాటు బారిన పడ్డ పట్టణంగా సత్తుపల్లి నీ గుర్తించవచ్చు.. కోతి , కుక్క కాటు భాదితులు ప్రతి సంవత్సరం రెట్టింపు సంఖ్యలో నమోదు ఔతున్నారు. సత్తుపల్లి పట్నంలో 2023 లెక్కల ప్రకారం కోతులు, కుక్క కాటుకు గురైన వారు 2475 మంది వ్యాక్సిన్ వినియోగించుకున్నారు. 2024లో అదేవిధంగా కుక్క కోతులు దాడుల్లో గాయపడ్డ వారు మొత్తం 2587 మంది వ్యాక్సిన్ వినియోగించుకున్నారు. 2025లోకి వచ్చేసరికి అక్టోబర్ నెల కె వ్యాక్సిన్ వేయించుకున్న వారు 2687 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ వినియోగించుకున్నారు. ఒక్క కోతుల దాడుల్లో గత మూడు సంవత్సరాల్లో సుమారు 500 మంది ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వ్యాక్సిన్ వినియోగించుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల వ్యవధిలో మొత్తం 7750 మంది బాధితులు కుక్క, కోతి వలన గాయాలై ఆసుపత్రిలో రాబిస్ వ్యాక్సిన్ వేయించుకొని చికిత్స చేయించుకున్నారు. సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాల వివరాల ప్రకారం తెలియజేయడం జరిగింది. మండల, నియోజకవర్గస్థాయిలో లెక్కల ప్రకారం సుమారు 10,000 మంది వ్యాక్సిన్ వేయించుకున్నట్లు అంచనా ఉండవచ్చు. ఒక వ్యాక్సిన్ ఖరీదు రూ. 500 ఉంటుందని కోతులు, కుక్కలు కరిస్తే మూడు డోసులు రూ .1500 నుంచిరూ .2000 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ఇది ప్రభుత్వానికి అదనపు భారమే. కోతి మరియు కుక్క కాటు కు గాయాలు అయి చికిత్స చేయించుకోపోతే రాబిస్ వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని దానివల్ల ప్రజా సంక్షేమానికి తీరని లోటని పరిశీలకులు అంటున్నారు. సత్తుపల్లి రెండవ వార్డులో ప్రజల నీ హడలెత్తుస్తున్న కోతులు .. నిత్యం భయం గుప్పిట్లో స్థానికులు లి

సత్తుపల్లి పట్నంలో రెండవ వార్డులో కుక్కలు, కోతులు





సంచారం ఎక్కువగా ఉంది. ప్రజలు బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ వార్డులో అత్యధికంగా కోతికాటు బాధితులు ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కోతులు మనుషులపై దాడి చేయడం జరుగుతుంది.అంతేకాకుండా కోతులు చీకటి పడితే కిందకు రావు అంటారు కానీ సత్తుపల్లి లో ఉన్న కోతులకు రాత్రులు లేవు, పగలు లేదు, నిత్యం వీధులలో తిరుగుతూ దారినపోయే వారి పై, వారి చేతుల్లో ఉన్న బ్యాగ్ లపై దాడి చేస్తూన్నాయి.మరోవైపు కోతులు కుక్కల్ని కూడా కరవటంతో కుక్కలు కూడా ఇన్ఫెక్షన్స్ చోకి మళ్లీ ఆ కుక్కలు మనుషుల ను కరవటం వల్ల ఆ ఇన్ఫెక్షన్ మనసులకు సోకుతుందేమే అనే ఆందోళన ప్రజలలో నెలకొంది. ఇటీవల గౌరి గూడెంలో కోతులు కుక్క మీద దాడి చేయడంతో ఆ కుక్క ఒక బాలుడిని కరవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది ఆసుపత్రికి తీసుకువెళ్లి వ్యాక్సిన్ వేయించుకోవడం జరిగింది.

### కోతులు భయంతో ఇల్లులు ఖాళీ చేసి వలసకు ప్రయాణం...?

ఇటీవల సత్తుపల్లి పట్టణంలో రెండో వార్డ్ లో కోతులు దాడులు పట్ల ఓపిక నశించిపోయిన మహిళలు భయభ్రాంతులకు గురై తమ సొంత ఇళ్లను అమ్మకాలకు పెట్టారు.. కొందరు ఇల్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళపోవాలని నిర్ణయించుకున్నారు. కోతుల నుంచి కాపాడాలంటూ రెండో వార్డు ప్రజలు సత్తుపల్లి



మున్సిపాలిటీ అధికారులకు విన్నవించుకునేందుకు సిద్ధమయ్యారు.. మున్సిపాలిటీ అధికారులు చొరవ చూపాలని సమస్యను పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని అంటున్నారు. పిల్లలు స్కూల్ కి వెళ్లాలంటే భయపడుతున్నారని ఇంటికి బంధువులు రావడం లేదని వచ్చిన బంధువులపై కూడా దాడులు చేస్తున్నాయని ఆ భయంతో బంధువులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము మీ ఊరు వచ్చి హాస్పటల్ కి వెళ్లి వాక్సిన్ వేయించుకొనే బదులు మీరే మా ఇంటికి రండి అని అంటున్నారు అని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు సంబంధించిన రేకుల షెడ్లు, వాటర్ పైప్ లైన్లు, ప్లాస్టిక్ ట్యాంకులు, పూల మొక్కలు,కుండీలు, పండ్ల చెట్లు, కిచెన్ రూములు ధ్వంసం చేస్తున్నాయని, నిత్యవసర వస్తువులు ఎత్తుకుపోతున్నాయని మహిళలు కన్నీటి పర్వతం అవుతున్నారు. మరోవైపు ఉదయం నుంచి చిరు వ్యాపారులు, పాల వ్యాపారులు, కూరగాయలు వ్యాపారులు, సత్తుపల్లి వీధులలో అడుగు పెట్టాలంటే చేతి కర్రలు పట్టుకొని వీధుల్లో తిరుగుతున్నారు. కోతుల కరిస్తే లేనిపోని రిస్కులు ఎందుకని వీధి వ్యాపారులు రావడం లేదు. ఈ సమస్యను మున్సిపాలిటీ అధికారులకు తెలియపరిచిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండో వార్డులో కోతులు బోను ఏర్పాటు చేసి కోతులను పట్టుకున్నారు. మళ్లీ రెండు రోజుల తర్వాత రెట్టింపు సంఖ్యలో కోతులు మళ్లీ విజృంభించడం జరిగింది. గత నాలుగు నెలల వ్యవధిలో కోతుల సంతానం విపరీతంగా పెరిగి వందల నుంచి వేలల్లో ఉండే అవకాశం ఉంటుందని అంటున్నారు. మున్సిపాలిటీ అధికారులకు రెండో వార్డు ప్రజలు తమ సమస్యను మున్సిపల్ కమిషనర్ కు విన్నవించుకునేదుకు శ్రీకారం చుట్టారు. వార్డు ప్రజలు గత రెండు రోజుల క్రితం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో రెండో వార్డు ప్రజలు పాల్గొని కోతులు నియంత్రించడం ఎలా అనేది అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది. సమస్య పరిష్కరించకపోతే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు వేయుటకు నిరాకరణ చేస్తామని అంటున్నారు. మహిళలు బయటకు రావడానికి భయపడుతున్నారని భయం భయంగా జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు జంతువులు అడవుల నుండి పట్టణ ప్రాంతాల్లో సంచరించడం ఫారెస్ట్ అధికారులు పాత్ర ఎంత అనేది.. ప్రశ్నార్థకంగా మారింది. వన్యప్రాణుల సంరక్షణ ప్రాణ రక్షణ చేపట్టే బాధ్యత ఫారెస్ట్ అధికారులపై ఉందని ఫారెస్ట్ అధికారులు కూడా మున్సిపల్ అధికారులతో సమన్వయంతో కోతులు పట్టి వాటిని సుదూర దట్టమైన అటవీ ప్రాంతాలలో వదిలి పెట్టాలని ప్రజలు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. కోతుల మరియు కుక్కలు రోడ్డు మీద కూర్చొని వాహనాల వెంట పడుతున్నాయి దీంతో వాహన చోదకులు భయం తో కిందపడి ఆసుపత్రి పాలవుతున్నారు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలపాలయ్యారు.మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు ఈ సమస్యను నివేదించిన సమస్య పరిష్కార దిశగా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు.ఇకనైనా మా బాధకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.వృద్ధులు, స్థానికులు ఉండేలు,కర్రలు పట్టుకొని వార్డుల్లో తిరుగుతున్నారు. మున్సిపల్, ఫారెస్ట్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఊరివిడిచి వెళ్ళిపోవాల్సిందేనని అంటున్నారు.

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



**రాయపర్తి/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న, కంది పంటలను మంగళవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన వరంగల్ శాస్త్రవేత్తలు పరిశీలించారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న తొలిదశలో ఆశించే కత్తెరపురుగు నివారణకు వేపనూనె (1500పీపీఎం) 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అని సూచించారు. మొక్కజొన్న విత్తే రైతులు జంట సాళ్ల పద్ధతిలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. కంది పంట పూత,కాయ దశలో కందిలో ఆశించే మారుక మచ్చల పురుగు నివారణకు ఆసిఫేట్ 1.5 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిలీ, వేపనూనె (1500%ppm%) 5 మి.లీ .తో పాటు ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు.శనగపచ్చ పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని,ఎకరానికి 4- 6 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైతులు వరి కొయ్యలను కాల్చకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ను వేసుకుని కలియదున్నాలని సూచించారు.వరి నార్లు డిసెంబరు 20 వ తేదీ లోపల వేసుకోవాలని సూచించారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. బి. వెంకట రాజకుమార్,బి. మాధవి,మండల వ్యవాయాధికారి గుమ్మడి వీరభద్రం,వ్యవసాయ విస్తరణ అధికారి సాయి,రైతులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు.



**బయ్యారం/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):**
మండలంలో గ్రామ పంచాయతీ నామినేషన్ల పర్వాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నామినేషన్ కేంద్రాలు బయ్యారం ఎంపిడిఓ కార్యాలయం,కొత్తపేట గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి,క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న తీరును బ్యాలెట్ బాక్సుల గదులను పరిశీలించి,నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరుగుతోందా అని ఎంపిడిఓ దీపికను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న,తాహశీల్దార్ నాగరాజు, ఎంపిఓ చంద్రమోహన్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లో రైతులపై తేనెటీగల దాడి

### - తీవ్ర ఆస్వస్థతకు గురైన మహిళా రైతు దేవేంద



**రాయపర్తి/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం మైలారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం ఆకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేసి కుట్టగా మహిళా రైతు పెరటి దేవేంద్ర మరో కొందరు రైతులకు తీవ్ర అస్వస్థత కు గురి అయ్యారు.పక్కనే ఉన్న రైతులు గమనించిహుటాహుటిన అంబులెన్స్ లో ఎంజీఎం తరలించగా పెరటి దేవేంద్ర రైతులు చికిత్స పొందుతున్నట్టు తెలిసింది.

## బీఆర్ఎస్ పార్టీ తల్లాడ పంచాయతీ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు ఖరారు..



**తల్లాడ/డిసెంబర్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తల్లాడ పట్టణానికి చెందిన బిసి కేటగిరీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం అధికారికంగా ఆయన పేరును ఎంపిక చేసింది. గత కొన్నాళ్ల నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ఆయనను తల్లాడ పంచాయతీ జనరల్ అయినప్పటికీ బీసీ అభ్యర్థికి టికెట్ ను ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆయనను అధికారికంగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయన ఈనెల 3తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. జనరల్ అయినప్పటికీ బీసీకి చెందిన వ్యక్తికి టిక్కెట్ ఇవ్వటం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

